# MALINENI LAKSHMAIAH
# WOMEN'S ENGINEERING COLLEGE
**(AUTONOMOUS)**

(Accredited by "NBA"& "NAAC" with A+ Grade Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)

**Pulladigunta (V), Vatticherukuru (M), Prathipadu Road, Guntur-522017, A.P.**

## *Invitation*



We are pleased to invite you to the **Inauguration** of our **New Hostel Block** in our College Campus on **05-01-2026** from **10:00 AM** onwards

Chief Guest

**Sri Muppavarapu Venkaiah Naidu Garu**

Former Vice President of India

Guests of Honour





**Sri Burla Ramanjaneyulu Garu**
MLA - Prathipadu



**Sri Ganta Srinivasa Rao Garu**
Ex-Minister & MLA, Bheemili



**Dr. K. Lakshmi Narayana Garu**
Retd. IAS Officer
Former Commissioner, Higher Education



**Sri Buddha Chandrasekhar Garu**
CEO Anuvadini AI,
CEO AICTE Ministry of Education



**Sri M. Nageswara Rao Garu**
Editor - Eenadu

మా ముందస్తు

**సంక్రాంతి సంబరాలకు**

స్వాగతం.. సుస్వాగతం.



**Dr. Malineni Perumallu**
Chairman




మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కాలేజ్
(AUTONOMOUS)
(Accredited by "NBA"& "NAAC" with A' Grade Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
పుల్లడిగుంట (వి), వట్టిచెరుకూరు (మ), ప్రత్తిపాడు రోడ్డు, గుంటూరు-522017, ఆం.ప్ర
AUTONOMOUS
MLEW
A+
NAAC
NATIONAL BOARD OF ACCREDITATION
మా కళాశాల ప్రాంగణంలో నూతన హాస్టల్ బ్లాక్ ప్రారంభోత్సవానికి
ముఖ్య అతిథిగా విచ్చేయుచున్న భారత 13వ ఉపరాష్ట్రపతి వర్యులు
గా. శ్రీ. ముప్పవరపు వెంకయ్య నాయుడు గారికి
స్వాగతం.. సుస్వాగతం
తేదీ: 05-01-2026 | సమయం: ఉదయం 10:00 గంటలకు
గౌరవ అతిథులు
శ్రీ బూర్ల రామాంజనేయులు గారు
ఎమ్మెల్యే - ప్రత్తిపాడు
శ్రీ గంటా శ్రీనివాసరావు గారు
మాజీ మంత్రి & ఎమ్మెల్యే, భీమిలి
డా. కె. లక్ష్మీ నారాయణ గారు
రిటైర్డ్. IAS అధికారి
మాజీ కమిషనర్, ఉన్నత విద్యామండలి
శ్రీ బుద్ధ చంద్రశేఖర్ గారు
CEO Anuvadini AI,
CEO AICTE విద్యా మంత్రిత్వ శాఖ
శ్రీ ఎం. నాగేశ్వరరావు గారు
ఎడిటర్ - ఈనాడు
మా ముందస్తు సంక్రాంతి సంబరాలకు స్వాగతం.. సుస్వాగతం.


'మలినేని' వారి
ఆహ్వానం
'మలినేని' వారి
సంక్రాంతి సంబరాలకు
MALINENI


Bharat Ratna Dr. A.P.J. ABDUL
15th October 1934
Unveiled by
Sri. M. Venkaiah Naidu garu, Former Vice-
Sri. Burla Ramanjaneyulu garu, MLA,
Sri. Ganta Srinivasa Rao garu, Ex-Minister & MLA,
Rtn. Dr. S.V. Ram Prasad garu, Rotary District Governor




AUTONOMOUS
MLEW
మలినేని సంక్రాంతి సంబరాలు
అతిథులకు,
తల్లిదండ్రులకు, మిత్రులకు,
'మలినేని' వారి
సంక్రాంతి



అతిథులకు,
తల్లిదండ్రులకు, మిత్రులకు,
'మలినేని' వారి
Dr.Malineni Perumallu Garu




'మలినేని' వారి
సంక్రాంతి సంబరాలకు
ఆహ్వానం
Retd. IAS Officer




AUTONOMOUS
MLEW
మలినేని సంక్రాంతి సంబరాలు - 2026
(AUTONOMOUS)
అతిథులకు,
తల్లిదండ్రులకు, మిత్రులకు,
'మలినేని' వారి


Unveiled by
Sri. M. Venkaiah Naidu garu,
Sri. Burla Ramanjaneyulu garu,
Sri. Ganta Srinivasa Rao garu,
Dr. S.V. Ram Prasad garu,



# భారతీయ సంస్కృతి ప్రపంచానికి మార్గదర్శకం

## మలినేనిలో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలుభారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.





**వట్టిచెరుకూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరైనారు. ప్రారంభంలో కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మహిళ నూతన వసతి గృహం, భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని తన చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వెంకయ్య నాయుడు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని, పండుగలు కేవలం ఉత్సవాలుగా కాకుండా తరతరాలకు విలువలను బదిలీచేసే వారసత్వాలు గా భావించాలని సూచించారు. సంక్రాంతి పండుగ వ్యవసాయం, ప్రకృతి, ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందన్నారు. ఇలాంటి పండుగల విలువలను విద్యార్థుల జీవితాల్లో నాటడమే నిజమైన విద్యగా అభివర్ణించారు. నేటితరం యువత మొబైల్ ఫోన్ల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్లు జ్ఞానం, సమాచారం, సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడాలే కానీ మనిషి ఆలోచనలు, విలువలను దూరం చేసేస్థాయికి చేరకూడదని అన్నారు. మొబైల్ మన చేతిలో ఉండాలి కానీ మన జీవితాన్ని అది నియంత్రించకూడదని ఉద్ఘాటించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, సమాజంలోని పెద్దల పట్ల గౌరవాన్ని తప్పనిసరిగా పాటించాలని, పెద్దల ఆశీర్వాదమే జీవితంలో స్థిరత్వానికి పునాదని పేర్కొన్నారు. నేటి యువత సాంకేతికంగా ఎంత ముందున్నా సంస్కారం లేనిపక్షంలో సమాజానికి దిశ లేకుండా పోతుందని హెచ్చరించారు. మహిళా విద్యపై ప్రత్యేకంగా మాట్లాడి మహిళలు విద్య, సాంకేతికత, పరిశోధన, నాయకత్వ రంగాల్లో ముందుకు రావడం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని చెప్పారు. మహిళకు విద్య అందితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. గొప్ప వారంతా తమ మాతృభాషలోనే చదువుకుని ఉన్నత స్థానాలకు చేరారని తెలిపారు. తెలుగు భాష అభివృద్ధి కోసం నన్నయ, తిక్కన,వేమన, కందుకూరి వీరేశలింగం, గిడుగు రామ్మూర్తి, ఎన్టీ రామారావు, రామోజీరావు ఇలా ఎంతోమంది మహనీయులు తెలుగు భాష ఉన్నత కోసం శ్రమించారని గుర్తు చేశారు. తెలుగువాడు తెలుగు మాట్లాడకు పోతే ఏదో లోపం ఉన్నట్లే అన్నారు. అమ్మ అంటే అంతరాళం నుండి వస్తుందని, మమ్మీ అంటే పెదాల నుండి మాత్రమే వస్తుందని వివరించారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషను మాట్లాడాలన్నారు. మాతృభాషను మర్చిపోతే శ్వాస పోయినట్లే అన్నారు. మనదేశంలో ప్రధాని మోడీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు. అలాగే యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సాంకేతికతను సంస్కృతితో మేళవించ గలిగినప్పుడే భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించగలదని తెలియజేసారు. చిన్నారులపై భోగిపళ్ళ పోసి ఆశీర్వదించారు. మరో అతిథి మాజీ ఐఏఎస్ అధికారి డా.కె.లక్ష్మీనారాయణ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు నిలబడినప్పుడే సమాజం సుస్థిరంగా ఉంటుందన్నారు. మరో అతిథి ఏఐ అనువాదిని, ఏఐసీటిఈ సీఈవో బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మాతృభాషల్లో సాంకేతిక విద్య, సంస్కృతి ఆధారిత ఆవిష్కరణలు భవిష్యత్ భారతానికి బలమైన పునాదిగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు, ప్రిన్సిపల్ డాక్టర్ జడ్పీ అప్పారావు, సామాజిక సేవకులు అందిస్తున్న పుల్లడిగుంట మాజీ ఉప సర్పంచ్, ఉప్పుటూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఉప్పుటూరి చిన రాములును వెంకయ్య నాయుడు మొమెండోలతో ఘనంగా సత్కరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు మాట్లాడుతూ ముఖ్యఅతిథి వెంకయ్య నాయుడు, గౌరవ అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి చూపుతూనే, సాంకేతిక విద్యలో కూడా రోజురోజుకీ అభివృద్ధి చెందడం చాలా గర్వంగా ఉందన్నారు. సంస్కారం, సాంకేతికత రెండింటినీ సమానంగా విద్యార్థుల్లో నాటడమే కళాశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ యడ్లబండి ప్రదర్శన, గ్రామీణ భారత జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, వ్యవసాయం మన సంస్కృతిలో ఎంత కీలకమో చాటి చెప్పింది. కోడి పుంజులు, భోగి మంటలు, కుటుంబ ఐక్యత, ప్రకృతితో మన అనుబంధం, పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావాలను స్పష్టంగా ప్రతిబింబించేలా చూపించారు. అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ప్రదర్శించిన కొలాటం, క్రమశిక్షణ, సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. దశావతార నృత్య ప్రదర్శన, ధర్మ పరిరక్షణ, నైతిక విలువలను కళాత్మకంగా ఆవిష్కరించి ప్రేక్షకుల మన్ననలు పొందింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి ఏకత్వంలో వైవిధ్యం అనే భారతీయ సంస్కృతి మూల సూత్రాన్ని సజీవంగా చూపించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను చూసిన ముఖ్య అతిథులు, ఆహ్వానితులు, తల్లిదండ్రులు, ప్రేక్షకులు విద్యార్థుల ప్రతిభను, కళాశాల సంస్కృతిపట్ల చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండడమే కాకుండా, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్న యువతే రేపటి సమాజానికి బలమైన పునాదన్నారు. ఈ సంక్రాంతి సంబరాలు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో ఎంత నిబద్ధంగా ఉందో మరోసారి చాటిచెప్పాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో కళాశాల డైరెక్టర్, డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI:APTEL/2020/82712

ఆంధ్రకలం
తెలుగు దినపత్రిక
ANDHARA KALAM TELUGU DAILY




# మలినేని లో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

గుంటూరుబ్యూరో/ఒంగోలుబ్యూరో, (ఆంధ్రకలం) జనవరి 5 : పత్తిపాడు మండలం, పుల్లడిగుంట గ్రామంలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భారతదేశ 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి విశేష గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వెంకయ్య నాయుడు గారు మాట్లాడుతూ, నేటి తరం మొబైల్ ఫోన్ల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు జ్ఞానం, సమాచారం, సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడాలని, కానీ మనిషి ఆలోచనలను, విలువలను దూరం చేసే స్థాయికి చేరకూడదని అన్నారు. మొబైల్ మన చేతిలో ఉండాలి కానీ మన జీవితాన్ని అది నియంత్రించకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, సమాజంలోని పెద్దల పట్ల గౌరవాన్ని తప్పనిసరిగా పాటించాలని, పెద్దల ఆశీర్వాదమే జీవితంలో స్థిరత్వానికి పునాది అని తెలిపారు. నేటి యువత సాంకేతికంగా ఎంత ముందున్నా, సంస్కారాలు లేనిపక్షంలో సమాజానికి దిశ లేకుండా పోతుందని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని, పండుగలు కేవలం ఉత్సవాలుగా కాకుండా తరతరాలకు విలువలను బదిలీ చేసే వారసత్వాలుగా భావించాలని తెలిపారు. సంక్రాంతి పండుగ వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. ఈ విలువలను విద్యార్థుల జీవితాల్లో నాటడమే నిజమైన విద్యగా అభివర్ణించారు. మహిళా విద్యపై ప్రత్యేకంగా మాట్లాడిన శ్రీ వెంకయ్య నాయుడు గారు, మహిళలు విద్య, సాంకేతికత, పరిశోధన, నాయకత్వ రంగాల్లో ముందుకు రావడం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని అన్నారు. మహిళకు విద్య అందితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. అలాగే యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సాంకేతికతను సంస్కృతితో మేళవించగలిగినప్పుడే భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న డా. లక్ష్మీ నారాయణ రావు గారు (మాజీ ఐఏఎస్ అధికారి, ఉన్నత విద్య మాజీ కమిషనర్) మాట్లాడుతూ, నేటి విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు నిలబడినప్పుడే సమాజం సుస్థిరంగా ఉంటుందని వివరించారు. శ్రీ బుర్ర చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మాతృభాషల్లో సాంకేతిక విద్య, సంస్కృతి ఆధారిత ఆవిష్కరణలు భవిష్యత్ భారతానికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు గారును, పుల్లడిగుంటకు చెందిన సామాజిక సేవకులు ఉప్పుటూరి చిన్న రాములు గారును శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గారు మాట్లాడుతూ, ముఖ్య అతిథి శ్రీ వెంకయ్య నాయుడు గారికి, గౌరవ అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు భారతీయ సంస్కృతి పట్ల ఎంతో ఆసక్తి చూపుతూనే, సాంకేతిక విద్యలో కూడా రోజురోజుకీ ముందుకు సాగుతున్నారని గర్వంగా పేర్కొన్నారు. సంస్కారం, సాంకేతికత రెండింటినీ సమానంగా విద్యార్థుల్లో నాటడమే కళాశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సంక్రాంతి సంబరాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ యెడ్ల బండి ప్రదర్శన గ్రామీణ భారత జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, వ్యవసాయం మన సంస్కృతిలో ఎంత కీలకమో చాటి చెప్పింది. కోళ్ల పందుగలు, భోగి మంటల కార్యక్రమం కుటుంబ ఐక్యత, ప్రకృతితో మన అనుబంధం, పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావాలను స్పష్టంగా ప్రతిబింబించాయి. అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి ప్రదర్శించిన కోలాటం కార్యక్రమం సమన్వయం, క్రమశిక్షణ, సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. దశావతార నృత్య ప్రదర్శన ధర్మ పరిరక్షణ, నైతిక విలువలను కళాత్మకంగా ఆవిష్కరించి ప్రేక్షకుల మన్ననలు పొందింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి, "ఏకత్వంలో వైవిధ్యం" అనే భారతీయ సంస్కృతి మూల సూత్రాన్ని సజీవంగా చూపించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను చూసిన ముఖ్య అతిథులు, ఆహ్వానితులు, తల్లిదండ్రులు, ప్రేక్షకులు విద్యార్థుల ప్రతిభను, కళాశాల సంస్కృతిపట్ల చూపుతున్న నిబద్ధతను విశేషంగా ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండడమే కాకుండా, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్న యువతే రేపటి సమాజానికి బలమైన పునాది. ఈ వేడుకల్లో కళాశాల డైరెక్టర్, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయంగా మలిచారు. ఈ సంక్రాంతి సంబరాలు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో ఎంత నిబద్ధంగా ఉందో మరోసారి చాటిచెప్పాయని నిర్వాహకులు తెలిపారు.

Edited, Printed, Published and Owned by EARLA SRINIVASARAO, Door No. 2-137, Amaravathi Road, Mulaguntapadu Village, Singarayakonda Post & Mandal, Prakasam District - 523101, Andhra Pradesh and Printed at : Print Focus, D.No. 35-1-1/1, Shop

# మలినేనిలో సంక్రాంతి సంబరాలు




బొమ్మల కొలువు

ప్రత్తిపాడు: మలినేని కళాశాల సంక్రాంతి శోభ సంతరించుకుంది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పెద్ద పెద్ద ప్రభలు, కోలాట ప్రదర్శనలు, గంగిరెద్దుల నవ్వులు, హరిదాసుల సంకీర్తనలు, విద్యార్థినుల దప్పు నృత్యాలు, అవతారమూర్తుల వేషధారణలు, పట్టు పావడాల్లో మెరిసిన విద్యార్థినులతో కళాశాల అంతా పండుగ వాతావరణం కనిపించింది. సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థినులు, అధ్యాపకులు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరయ్యారు. కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. మాజీ ఐఏఎస్ లక్ష్మీనారా



రంగురంగుల ఎద్దుల బండి వద్ద

పరిష్కారానికి కృషి చేయాలి.

రాష్ట్ర అధ్యక్షులు భారతీయ కిసాన్ సంఘ్.

# మమ్మీ, డాడీ కల్చర్‌కు స్వస్తి పలకండి



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కళాశాల చైర్మన్ పెరుమాళ్లు

ప్రత్తిపాడు: తెలుగు రాష్ట్రంలో పుట్టిన బిడ్డలెవ్వరూ అమ్మా, నాన్నలను మమ్మీ, డాడీ అని పిలవకూడదని. మమ్మీ, డాడీ కల్చర్‌కు స్వస్తి పలికి, ఇంట్లో తెలుగు మాట్లాడాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు ముఖ్య అతిథిగా వెంకయ్యనాయుడు హాజరయ్యారు. తొలుత కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం హాస్టల్ ఆవరణలో నూతనంగా

**మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు**

నిర్మించిన గాయత్రి సదన్ హాస్టల్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. విద్యార్థినుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, కోలాటాలను ఆసక్తిగా వీక్షించారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అమ్మా.. అనే మాట అంతరాల నుంచి వస్తుందని, మమ్మీ అంటే మూతి నుంచి వస్తుందన్నారు. ఇంగ్లీషు తప్పనిసరిగా చదువుకోవాలని, కానీ ఇంట్లో, వీధిలో, గుడిలో, బడిలో అమ్మఒడి నుంచి వచ్చిన భాషను మరిచిపోకూడదన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఖ్యమంత్రి



ుంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు

ీమీమ్ అన్సారియా మాట్లాడుతూ ెడ్డి పెవిలియన్ ఏర్పాటు చేస్తూ ంగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై రోజు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు ం జరుగుతుందని తెలిపారు. విమెన్ , ఎకో ఫ్రెండ్లీ వాతావరణంలో నిర్వహ అన్ని ఏర్పాట్లు చేసామని వివరించారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మె నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డా.బూర్ల ంజనేయులు, సెర్ప్ సీఈఓ వి.కరుణ, ు కమిషనర్ పులి శ్రీనివాసులు, జేసీ ష్ శ్రీవాస్తవ, కేంద్ర గ్రామీణ అభివృద్ధి అధికారి అమరేంద్ర ప్రతాప్ సింగ్ తది ు పాల్గొన్నారు.

## ం..

● రాజధానిలో

## నెల్లూరు వాసి హల్‌చల్

ి అమరావతిలో నెల్లూరు జిల్లా వ్యక్తి పూడి రాష్ట్ర సచివాలయం దగ్గర్లో మల్కా ి వల్ల రూ.80 లక్షలు పోగొట్టుకున్నానని టానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో ీసులు వచ్చి అతడిని కిందకు దించారు. ాదరాబాద్ వెళ్లినట్టు పోలీసులకు అతను ్నారని చెప్పుకొచ్చాడు. లాయర్‌లు ఐపీ క పరిస్థితి సరిగా లేదని తుళ్లూరు పోలీ

# మానవ జీవితాన్ని ఎంచే స్థాయికి మొబైల్ వెళ్లకూడదు

● భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
● మలినేనిలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

వట్టిచెరుకూరు, జనవరి 5 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ, గాయత్రి సదన్ భవన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకమని, పండుగలు కేవలం ఉత్సవాలుగా కాకుండా తరతరాలకు విలువలను బదిలీ చేసే వారసత్వాలుగా భావించాలని పిలుపునిచ్చారు. నేటి తరం మొబైల్ ఫోన్‌ల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్‌లు జ్ఞానం, సమాచారం, సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడాలే కాని మనిషి ఆలోచనలను, విలువలను దూరం చేసే స్థాయికి చేరకూడదన్నారు. మొబైల్ మానవ చేతిలో ఉండాలే కాని మన జీవితాన్ని ఎంచే స్థాయికి తెచ్చుకోకూడదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు సమాజంలోని పెద్దల పట్ల గౌరవాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. మహిళలు విద్య, సాంకేతికత, పరిశోధన, నాయకత్వ రంగాల్లో ముందుకు రావటం దేశ భవిష్యత్‌కు అత్యంత కీలక పరిణామమన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు పరస్పరం సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్‌ను అందిపుచ్చుకోవటం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు రాజమార్గ మవుతుందన్నారు. మరో ముఖ్యఅతిథి ఉన్నత విద్య మాజీ కమిషనర్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చు కోవాలన్నారు. పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు నిలబడినప్పుడే సమాజం స్థిరంగా ఉంటుందన్నారు. అనువాదిని ఏ-1 ఏఐసీటీసీ సీఈవో బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మాతృ భాషలో సాంకేతికత, విద్య, సంస్కృతి ఆధారిత సంస్కరణలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.అప్పారావును, అలాగే పుల్లడిగుంటలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్న క్యాంటీన్ ద్వారా అన్నార్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉప్పుటూరి చిన రాములును మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు తదితరులు 40 బృందాలుగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అలాగే ప్రాంగణంలో గంగిరెద్దులు, ప్రభలు, భోగి మంటల కార్యక్రమాలతో పండుగ వాతావరణం సంతరించుకుంది.



మలినేనిలో విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు



గాయత్రి సదన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు, డాక్టర్ లక్ష్మీనారాయణ



నృత్యం చేస్తున్న మలినేని కళాశాల విద్యార్థినులు



మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు తదితరులు

# ఉచితాలతో తీవ్ర నష్టం

(5వ పేజీ తరువాయి)

ఇంగ్లీష్‌లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుం

భాషాను పరిరక్షించేందుకు సంస్కృతి, సంప్రదా

కాకతీయ
kakatiyadaily.com



# మలినేనిలో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు








**గుంటూరు క్రైం, కాకతీయ, జనవరి 5:** వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట గ్రామంలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భారతదేశ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి విశేష గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, నేటి తరం మొబైల్ ఫోన్ల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు జ్ఞానం, సమాచారం, సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడాలని, కానీ మనిషి ఆలోచనలను, విలువలను దూరం చేసే స్థాయికి చేరకూడదని అన్నారు. మొబైల్ మన చేతిలో ఉండాలి కానీ మన జీవితాన్ని అది నియంత్రించకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, సమాజంలోని పెద్దల పట్ల గౌరవాన్ని తప్పనిసరిగా పాటించాలని, పెద్దల ఆశీర్వాదమే జీవితంలో స్థిరత్వానికి పునాది అని తెలిపారు. నేటి యువత సాంకేతికంగా ఎంత ముందున్నా, సంస్కారాలు లేనిపక్షంలో సమాజానికి దిశ లేకుండా పోతుందని హెచ్చరించారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని, పండుగలు కేవలం ఉత్సవాలుగా కాకుండా తరతరాలకు విలువలను బదిలీ చేసే వారసత్వాలుగా భావించాలని తెలిపారు. సంక్రాంతి పండుగ వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. ఈ విలువలను విద్యార్థుల జీవితాల్లో నాటడమే నిజమైన విద్యగా అభివర్ణించారు. మహిళా విద్యపై ప్రత్యేకంగా మాట్లాడిన వెంకయ్య నాయుడు, మహిళలు విద్య, సాంకేతికత, పరిశోధన, నాయకత్వ రంగాల్లో ముందుకు రావడం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని అన్నారు. మహిళకు విద్య అందితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. అలాగే యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సాంకేతికతను సంస్కృతితో మేళవించగలిగినప్పుడే భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న డా.లక్ష్మ నారాయణ రావు (మాజీ ఐఏఎస్ అధికారి, ఉన్నత విద్య మాజీ కమిషనర్) మాట్లాడుతూ, నేటి విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు నిలబడినప్పుడే సమాజం సుస్థిరంగా ఉంటుందని వివరించారు. బుద్ధ చంద్రశేఖర్ (CEO – అనువాదిని AI, AICTE, కేంద్ర విద్యాశాఖ) మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మాతృభాషల్లో సాంకేతిక విద్య, సంస్కృతి ఆధారిత



ఆవిష్కరణలు భవిష్యత్ భారతానికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు Dr Jetti appa raoను, పుల్లడిగుంటకు చెందిన సామాజిక సేవకులు ఉప్పుటూరి చిన్న రాములును ముప్పవరపు వెంకయ్య నాయుడు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ముఖ్య అతిథి వెంకయ్య నాయుడుకి, అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు భారతీయ సంస్కృతి పట్ల ఎంతో ఆసక్తి చూపుతూనే, సాంకేతిక విద్యలో కూడా రోజురోజుకీ ముందుకు సాగుతున్నారని గర్వంగా పేర్కొన్నారు. సంస్కారం, సాంకేతికత రెండింటినీ సమానంగా విద్యార్థుల్లో నాటడమే కళాశాల ప్రధాన లక్ష్యమని అన్నారు.

ఈ సంక్రాంతి సంబరాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ యెడ్ల బండి ప్రదర్శన గ్రామీణ భారత జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, వ్యవసాయం మన సంస్కృతిలో ఎంత కీలకమో చాటి చెప్పింది. కొల్ల పండుగలు, భోగి మంటల కార్యక్రమం కుటుంబ ఐక్యత, ప్రకృతితో మన అనుబంధం, పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావాలను స్పష్టంగా ప్రతిబింబించాయి.

అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి ప్రదర్శించిన కొలాటం కార్యక్రమం సమన్వయం, క్రమశిక్షణ, సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. దశావతార నృత్య ప్రదర్శన ధర్మ పరిరక్షణ, నైతిక విలువలను కళాత్మకంగా ఆవిష్కరించి ప్రేక్షకుల మన్ననలు పొందింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి, "ఏకత్వంలో వైవిధ్యం" అనే భారతీయ సంస్కృతి మూల సూత్రాన్ని సజీవంగా చూపించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను చూసిన ముఖ్య అతిథులు, ఆహ్వానితులు, తల్లిదండ్రులు, ప్రేక్షకులు విద్యార్థుల ప్రతిభను, కళాశాల సంస్కృతిపట్ల చూపుతున్న నిబద్ధతను విశేషంగా ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండడమే కాకుండా, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్న యువతే రేపటి సమాజానికి బలమైన పునాది. ఈ వేడుకల్లో కళాశాల డైరెక్టర్, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయంగా మలిచారు. ఈ సంక్రాంతి సంబరాలు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో ఎంత నిబద్ధంగా ఉందో మరోసారి చాటిచెప్పాయని నిర్వాహకులు తెలిపారు.







# కృత్రిమ మేధస్సు కంటే మానవ మేధస్సు ముఖ్యం



అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కళాశాల ఛైర్మన్ పెరుమాళ్లు తదితరులు



కోలాటం చేస్తున్న విద్యార్థినులు

**పుల్లడిగుంట (వట్టిచెరుకూరు), కాకుమాను, న్యూస్‌టుడే:** 'కృత్రిమ మేధస్సు కంటే మానవ మేధస్సు ముఖ్యం. భవిష్యత్తులో ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ కోర్సులు మాతృభాషలో బోధించేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారు.' అని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని మలినేని పెరుమాళ్లు ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించి.. కళాశాల ఆవరణలో నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. యువత ఎప్పటికప్పుడు వృత్తిగత నైపుణ్యాలను మెరుగుపరుచుకోకుంటే ఎదుగుదల ఉండదని, అందుకే 'స్వర్ణ భారతి ట్రస్టు' ద్వారా యువతకు అనేక కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఏఐతో కొంత మేలు జరుగుతున్నా..కొన్ని అనర్థాలు కూడా తలెత్తుతున్నాయన్నారు. చరవాణులను అతిగా వాడకూడదన్నారు. ప్రపంచ దేశాలలో తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారు..వారి స్ఫూర్తితో ఇక్కడి యువత కొత్త ఆలోచనలు చేసి దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. తెలుగు సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉప్పుటూరి సేవా ట్రస్ట్ పేరుతో చినరాములు చేస్తున్న సేవా కార్యక్రమాలను స్క్రీన్‌పై వివరించగా.. చినరాములును వెంకయ్యనాయుడు సత్కరించారు. విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ, సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. భోగి మంటలు, కోలాటాలు, కోళ్లపందేలు, గంగిరెద్దులు, గాలిపటాల సందడితో పండగ కల ఉట్టిపడింది. మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, కళాశాల ఛైర్మన్ పెరుమాళ్లు, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి ప్రపంచానికి మార్గదర్శకం

## భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




11లో

# భారతీయ సంస్కృతి ప్రపంచానికి మార్గదర్శకం

## మలినేనిలో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలుభారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.





**వట్టిచెరుకూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరైనారు. ప్రారంభంలో కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మహిళ నూతన వసతి గృహం, భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని తన చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వెంకయ్య నాయుడు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని, పండుగలు కేవలం ఉత్సవాలుగా కాకుండా తరతరాలకు విలువలను బదిలీచేసే వారసత్వాలుగా భావించాలని సూచించారు. సంక్రాంతి పండుగ వ్యవసాయం, ప్రకృతి, ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందన్నారు. ఇలాంటి పండుగల విలువలను విద్యార్థుల జీవితాల్లో నాటడమే నిజమైన విద్యగా అభివర్ణించారు.నేటితరం యువత మొబైల్ ఫోన్ల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్లు జ్ఞానం, సమాచారం, సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడాలే కానీ మనిషి ఆలోచనలు, విలువలను దూరం చేసేస్థాయికి చేరకూడదని అన్నారు. మొబైల్ మన చేతిలో ఉండాలి కానీ మన జీవితాన్ని అది నియంత్రించకూడదని ఉద్ఘాటించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, సమాజంలోని పెద్దల పట్ల గౌరవాన్ని తప్పనిసరిగా పాటించాలని, పెద్దల ఆశీర్వాదమే జీవితంలో స్థిరత్వానికి పునాదని పేర్కొన్నారు. నేటి యువత సాంకేతికంగా ఎంత ముందున్నా సంస్కారం లేనిపక్షంలో సమాజానికి దిశ లేకుండా పోతుందని హెచ్చరించారు. మహిళా విద్యపై ప్రత్యేకంగా మాట్లాడి మహిళలు విద్య, సాంకేతికత, పరిశోధన, నాయకత్వ రంగాల్లో ముందుకు రావడం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని

చెప్పారు. మహిళకు విద్య అందితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. గొప్ప వారంతా తమ మాతృభాషలోనే చదువుకుని ఉన్నత స్థానాలకు చేరారని తెలిపారు. తెలుగు భాష అభివృద్ధి కోసం నన్నయ, తిక్కన,వేమన, కందుకూరి వీరేశలింగం, గిడుగు రామ్మూర్తి, ఎన్టీ రామారావు, రామోజీరావు ఇలా ఎంతోమంది మహనీయులు తెలుగు భాష ఉన్నత కోసం శ్రమించారని గుర్తు చేశారు. తెలుగువాడు తెలుగు మాట్లాడకు పోతే ఏదో లోపం ఉన్నట్లే అన్నారు. అమ్మ అంటే అంతరాళం నుండి వస్తుందని, మమ్మీ అంటే పెదాల నుండి మాత్రమే వస్తుందని వివరించారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషను మాట్లాడాలన్నారు. మాతృభాషను మర్చిపోతే శ్వాస పోయినట్లే అన్నారు. మనదేశంలో ప్రధాని మోడీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు. అలాగే యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సాంకేతికతను సంస్కృతితో మేళవించ గలిగినప్పుడే భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించగలదని తెలియజేసారు. చిన్నారులపై భోగిపళ్ళ పోసి ఆశీర్వదించారు. మరో అతిథి మాజీ ఐఏఎస్ అధికారి డా.కె.లక్ష్మీనారాయణ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు నిలబడినప్పుడే సమాజం సుస్థిరంగా ఉంటుందన్నారు. మరో అతిథి ఏఐ అనువాదిని, ఏఐసీటిఈ సీఈవో బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మాతృభాషల్లో సాంకేతిక విద్య, సంస్కృతి ఆధారిత ఆవిష్కరణలు భవిష్యత్ భారతానికి బలమైన పునాదిగా నిలుస్తాయన్నారు.ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు, ప్రిన్సిపల్ డాక్టర్ జడ్పీ అప్పారావు, సామాజిక సేవకులు అందిస్తున్న పుల్లడిగుంట మాజీ ఉప సర్పంచ్, ఉప్పుటూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఉప్పుటూరి చిన రాములును వెంకయ్య నాయుడు మొమెండోలతో ఘనంగా సత్కరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు మాట్లాడుతూ ముఖ్యఅతిథి వెంకయ్య నాయుడు, గౌరవ అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి చూపుతూనే, సాంకేతిక విద్యలో కూడా రోజురోజుకీ అభివృద్ధి చెందడం చాలా గర్వంగా ఉందన్నారు. సంస్కారం, సాంకేతికత రెండింటినీ సమానంగా విద్యార్థుల్లో నాటడమే కళాశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ యడ్లబండి ప్రదర్శన, గ్రామీణ భారత జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, వ్యవసాయం మన సంస్కృతిలో ఎంత కీలకమో చాటి చెప్పింది. కోడి పుంజులు, భోగి మంటలు, కుటుంబ ఐక్యత, ప్రకృతితో మన అనుబంధం, పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావాలను స్పష్టంగా ప్రతిబింబించేలా చూపించారు.అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ప్రదర్శించిన కొలాటం, క్రమశిక్షణ, సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. దశావతార నృత్య ప్రదర్శన, ధర్మ పరిరక్షణ, నైతిక విలువలను కళాత్మకంగా ఆవిష్కరించి ప్రేక్షకుల మన్ననలు పొందింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి ఏకత్వంలో వైవిధ్యం అనే భారతీయ సంస్కృతి మూల సూత్రాన్ని సజీవంగా చూపించారు.ఈ సాంస్కృతిక కార్యక్రమాలను చూసిన ముఖ్య అతిథులు, ఆహ్వానితులు, తల్లిదండ్రులు, ప్రేక్షకులు విద్యార్థుల ప్రతిభను, కళాశాల సంస్కృతిపట్ల చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండడమే కాకుండా, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్న యువతే రేపటి సమాజానికి బలమైన పునాదన్నారు.ఈ సంక్రాంతి సంబరాలు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో ఎంత నిబద్ధంగా ఉందో మరోసారి చాటిచెప్పాయని నిర్వాహకులు తెలిపారు.ఈ వేడుకల్లో కళాశాల డైరెక్టర్, డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI:APTEL/2020/82712

ఆంధ్రకలం
తెలుగు దినపత్రిక
ANDHARA KALAM TELUGU DAILY




# మలినేని లో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

గుంటూరుబ్యూరో/ఒంగోలుబ్యూరో, (ఆంధ్రకలం) జనవరి 6 : వట్టిచెరుకూరు మండలం, పుల్లడిగుంట గ్రామంలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భారతదేశ 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి విశేష గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వెంకయ్య నాయుడు గారు మాట్లాడుతూ, నేటి తరం మొబైల్ ఫోన్ల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు జ్ఞానం, సమాచారం, సాంకేతిక అభివృద్ధికి ఉపయోగపడాలని, కానీ మనిషి ఆలోచనలను, విలువలను దూరం చేసే స్థాయికి చేరకూడదని అన్నారు. మొబైల్ మన చేతిలో ఉండాలి కానీ మన జీవితాన్ని అది నియంత్రించకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, సమాజంలోని పెద్దల పట్ల గౌరవాన్ని తప్పనిసరిగా పాటించాలని, పెద్దల ఆశీర్వాదమే జీవితంలో స్థిరత్వానికి పునాది అని తెలిపారు. నేటి యువత సాంకేతికంగా ఎంత ముందున్నా, సంస్కారాలు లేనిపక్షంలో సమాజానికి దిశ లేకుండా పోతుందని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకమని, పండుగలు కేవలం ఉత్సవాలుగా కాకుండా తరతరాలకు విలువలను బదిలీ చేసే వారసత్వాలుగా భావించాలని తెలిపారు. సంక్రాంతి పండుగ వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. ఈ విలువలను విద్యార్థుల జీవితాల్లో నాటడమే నిజమైన విద్యగా అభివర్ణించారు. మహిళా విద్యపై ప్రత్యేకంగా మాట్లాడిన శ్రీ వెంకయ్య నాయుడు గారు, మహిళలు విద్య, సాంకేతికత, పరిశోధన, నాయకత్వ రంగాల్లో ముందుకు రావడం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని అన్నారు. మహిళకు విద్య అందితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. అలాగే యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సాంకేతికతను సంస్కృతితో మేళవించగలిగినప్పుడే భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న డా., లక్ష్మీ నారాయణ రావు గారు (మాజీ ఐఏఎస్ అధికారి, ఉన్నత విద్య మాజీ కమిషనర్) మాట్లాడుతూ, నేటి విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు నిలబడినప్పుడే సమాజం సుస్థిరంగా ఉంటుందని వివరించారు. శ్రీ బుర్ర చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మాతృభాషల్లో సాంకేతిక విద్య, సంస్కృతి ఆధారిత ఆవిష్కరణలు భవిష్యత్ భారతానికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపక ప్రధానాచార్యులు గారును, పుల్లడిగుంటకు చెందిన సామాజిక సేవకులు ఉప్పుటూరి చిన్న రాములు గారును శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గారు మాట్లాడుతూ, ముఖ్య అతిథి శ్రీ వెంకయ్య నాయుడు గారికి, గౌరవ అతిథులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు భారతీయ సంస్కృతి పట్ల ఎంతో ఆసక్తి చూపుతూనే, సాంకేతిక విద్యలో కూడా రోజురోజుకీ ముందుకు సాగుతున్నారని గర్వంగా పేర్కొన్నారు. సంస్కారం, సాంకేతికత రెండింటినీ సమానంగా విద్యార్థుల్లో నాటడమే కళాశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సంక్రాంతి సంబరాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ యెడ్ల బండి ప్రదర్శన గ్రామీణ భారత జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, వ్యవసాయం మన సంస్కృతిలో ఎంత కీలకమో చాటి చెప్పింది. కోళ్ల పందుగలు, భోగి మంటల కార్యక్రమం కుటుంబ ఐక్యత, ప్రకృతితో మన అనుబంధం, పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక భావాలను స్పష్టంగా ప్రతిబింబించాయి. అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి ప్రదర్శించిన కోలాటం కార్యక్రమం సమన్వయం, క్రమశిక్షణ, సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. దశావతార నృత్య ప్రదర్శన ధర్మ పరిరక్షణ, నైతిక విలువలను కళాత్మకంగా ఆవిష్కరించి ప్రేక్షకుల మన్ననలు పొందింది. అదేవిధంగా వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి, "ఏకత్వంలో వైవిధ్యం" అనే భారతీయ సంస్కృతి మూల సూత్రాన్ని సజీవంగా చూపించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను చూసిన ముఖ్య అతిథులు, ఆహ్వానితులు, తల్లిదండ్రులు, ప్రేక్షకులు విద్యార్థుల ప్రతిభను, కళాశాల సంస్కృతిపట్ల చూపుతున్న నిబద్ధతను విశేషంగా ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండడమే కాకుండా, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్న యువతే రేపటి సమాజానికి బలమైన పునాది. ఈ వేడుకల్లో కళాశాల డైరెక్టర్, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయంగా మలిచారు. ఈ సంక్రాంతి సంబరాలు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో ఎంత నిబద్ధంగా ఉందో మరోసారి చాటిచెప్పాయని నిర్వాహకులు తెలిపారు.

Edited, Printed, Published and Owned by EARLA SRINIVASARAO, Door No. 2-137, Amaravathi Road, Mulaguntapadu Village, Singarayakonda Post & Mandal, Prakasam District - 523101, Andhra Pradesh and Printed at : Print Focus, D.No. 35-1-1/1, Shop
















THANK YOU




MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE


MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE

